



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం, ఫిబ్రవరి 17, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## డిస్కంల నష్టాలు 67,276 కోట్లు

వీటిలో టీజీఎస్పీడీసీఎల్ నష్టాలు రూ.47,239.15 కోట్లు..

టీజీఎన్పీడీసీఎల్‌వి రూ.20,036.92 కోట్లు

విద్యుత్ కొనుగోళ్లకు అధిక వ్యయం చేయడమే కారణం

ఈఆర్సీకి నివేదించిన దక్షిణ, ఉత్తర తెలంగాణ డిస్కంలు



## అమెరికా నుంచి అమృత్‌సర్‌కు.. 116మంది భారత అక్రమ వలసదారుల రాక




## మోదీ-ట్రంప్ భేటీ తర్వాతే భారత్‌కు అమెరికా భారీ షాక్!





## ఒక తప్పు చేయాలంటే.. 3 చేద్దామంటున్నారు: సీఎం రేవంత్

### అధికారుల వ్యవహార శైలిపై నేను సంతోషంగా లేను: సీఎం రేవంత్

హైదరాబాద్: "గతంలో ప్రజాప్రతినిధులు ఏవైనా అంశాలను ప్రస్తావిస్తే 70, 80 శాతం మంది అధికారులు అందులోని లోటుపాట్లు, చట్ట విరుద్ధతను వివరించేవారు. వాటితో ఏ విధంగా సమస్య వస్తుందో చెప్పారు. ఇలా చేస్తే ప్రజలకు, రాష్ట్రానికి, మీకూ ఇబ్బందేనని వివరించి నాయుకులకు జ్ఞానోదయం కల్పించేవారు. ఈ రోజుల్లో అలా చేయడం తగ్గిపోయింది. మేం ఒక తప్పు చేయాలంటే.. ఒకటేంది సార్ మూడు చేద్దాం బాగుంటుంది. బలంగా ఉంటుంది. మళ్లీ మళ్లీ ఎందుకు.. రేపు కొత్తగా మూడు తప్పులు చేయువచ్చుంటున్న అధికారులను చూస్తున్నాం.

ఇది సమాజానికి మంచిదికాదు" అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. శిక్షణలో ఉన్నప్పుడే ఐఏఎస్, ఐపీఎస్‌లు సివిల్ పంచాయితీలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఆదివారం సాయంత్రం తెలంగాణ ఐఏఎస్ అధికారుల ఇనిస్టిట్యూట్‌లో జరిగిన కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి గోపాలకృష్ణ రచించిన 'లైఫ్ ఆఫ్ కర్మయోగి' పుస్తకాన్ని సీఎం రేవంత్ ఆవిష్కరించి మాట్లాడారు. ప్రస్తుత సివిల్ సర్వెంట్ల ధోరణి బాగోలేదంటూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఎం రేవంత్ ప్రసంగం ఆయన మాటల్లోనే...

"ప్రజాప్రతినిధులు తమ వద్దకు వచ్చిన వాళ్లను సంతోషపెట్టాలనో, తనకు సంతోషం కలగాలనో కొన్ని ఆదేశాలిస్తుంటారు. వాటిని విశ్లేషించాల్సిన బాధ్యత అధికారులదే. సీఎం, మంత్రులు, ప్రజాప్రతినిధులకు కేటాయించే బాధ్యతలకు వారి చదువులు, నేపథ్యంతో సంబంధం ఉండదు. ఇంజనీరింగ్ నేపథ్యం ఉన్నవారికి వైద్యారోగ్య శాఖ, ఏమీ చదువుకోని వారికి విద్యాశాఖ, బాగా చదువుకున్న వారికి కార్మిక శాఖ ఇవ్వొచ్చు. అందుకే మాకు అవగాహన కల్పించడానికి, నిర్ణయాలు తీసుకోవడంలో తోడ్పాటు అందించడానికి సచివాలయ బిజినెస్ రూల్స్ ప్రకారం

(మిగతా 2వ పేజీలో)



## ఫోన్ ట్యాపింగ్ కేసులో ట్విస్ట్.. హరీష్ పీఏ అరెస్ట్!

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి హరీష్ రావు పీఏ వంశీకృష్ణతో సహా ముగ్గురు అరెస్ట్ అయ్యారు. సిద్ధిపేట్ జిల్లా, నియోజకవర్గానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఫోన్‌ను ట్యాపింగ్ చేసి బెదిరింపులు, వేధింపులకు గురిచేసిన ఫిర్యాదుకు సంబంధించిన కేసులో పంజాగుట్ట పోలీసులు వేగం పెంచారు. ఓ రైతుకు తెలీకుండా అతని డాక్యుమెంట్స్‌తో హరీష్ రావు పీఏ వంశీకృష్ణ సిమ్‌కార్డు కొనుగోలు చేశారు. ఆ సిమ్‌ను వినియోగించి చక్రధర్ గౌడ్‌కు బెదిరింపు కాల్స్ చేసి వసూళ్లకు పాల్పడ్డారు. ఫోన్ ట్యాపింగ్, బెదిరింపులపై చక్రధర్ గౌడ్ గతేడాది పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు నిందితుల్ని తాజాగా అదుపులోకి తీసుకున్నారు. ఈ నెల 28వరకు ముగ్గురికి రిమాండ్ విధించారు. కాగా, ఇదే కేసులో ఏ-1గా హరీష్ రావు,ఏ-2గా రాధాకిషన్ రావులు ఉన్నారు.

## 'మిగులు' రాష్ట్రంగానే అప్పగించాం

మా పదేళ్ల పాలన తరువాత కూడా మిగులు బడ్జెట్ రాష్ట్రమే

ప్రజల దశాబ్దాల కష్టాలు తీర్చేందుకే అప్పులు తెచ్చాం

తెచ్చిన అప్పు ప్రతి పైసా రాష్ట్రాభివృద్ధికే ఖర్చు చేశాం

పదేళ్లలో రూ.125 లక్షల కోట్ల అప్పు చేసింది బీజేపీ సర్కారే

ఆ అప్పులన్నీ కార్పొరేట్ శక్తుల రుణాల మాఫీకే

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు కేటీఆర్ కౌంటర్

రాష్ట్ర అప్పులపై కేంద్ర మంత్రికి బహిరంగ లేఖ



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నాటి నుంచి పదేళ్లు పాలించిన బీఆర్ఎస్.. అధికారం నుంచి దిగిపోయేనాడు కూడా మిగులు బడ్జెట్ రాష్ట్రంగానే కాంగ్రెస్‌కు అప్పగించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యే సమయంలో రాష్ట్రానికి రూ.70 వేల కోట్ల వరకు అప్పు ఉందని.. అప్పులను మిగులు బడ్జెట్‌తో ముడిపెట్టడం సమంజసం కాదని అన్నారు. పదేళ్లలోనే రూ.125 లక్షల కోట్ల అప్పు చేసిన బీజేపీ ప్రభుత్వానికి అప్పులపై మాట్లాడే నైతిక హక్కు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం

(మిగతా 2వ పేజీలో)



## రాహుల్ గాంధీపై బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



## ప్రసంగాలు కాదు, యువతకు ప్రోత్సాహం కావాలి

డ్రోన్ల తయారీ రంగంలో మనం బలమైన పోటీదారుగా ఎదగాలి

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సూచన

## ఏటా రూ.9 లక్షల కోట్ల వస్త్ర ఎగుమతులు


### గడువు కంటే ముందే లక్ష్యం సాధిస్తాం

### 'భారత్ టెక్స్'లో ప్రధాని నరేంద్ర మోదీ ఆశాభావం



న్యూఢిల్లీ: ఇండియా నుంచి ప్రతిఏటా రూ.9 లక్షల కోట్ల విలువైన వస్త్రాలను విదేశాలకు ఎగుమతి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింది. 2030ని డెడ్‌లైన్‌గా విధించింది. అయితే, గడువు కంటే ముందే అనుకున్న లక్ష్యం సాధిస్తామన్న విశ్వాసం తనకు ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఆదివారం 'భారత్ టెక్స్%-%2025' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వస్త్రాల ఎగుమతిలో ప్రస్తుతం మన దేశంలో ప్రపంచంలో ఆరో స్థానంలో ఉందని తెలిపారు. మనం ప్రతిఏటా రూ.3 లక్షల కోట్ల విలువైన వస్త్రాలు ఎగుమతి చేస్తున్నామని వెల్లడించారు. దీన్ని మూడు రెట్లు పెంచాలని పిలుపునిచ్చారు. గత పదేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న చర్యలతో వస్త్ర టెక్స్‌టైల్ రంగం గణనీయమైన ప్రగతి సాధించిందని హర్షం వ్యక్తంచేశారు. ఈ రంగంలో విదేశీ పెట్టుబడులు రెండు రెట్లు పెరిగాయని చెప్పారు. మనం ఇలాగే కష్టపడి పనిచేస్తే గడువు కంటే ముందే ఏటా రూ.9 లక్షల కోట్ల విలువైన వస్త్రాలను ఎగుమతి చేయగలమని స్పష్టంచేశారు. టెక్స్‌టైట్ రంగంలో ఒక యూనిట్ ఏర్పాటు చేయడానికి రూ.75 కోట్లు అవసరమని, దీంతో 2,000 మందికి ఉపాధి లభిస్తుందని ప్రధాని మోదీ వెల్లడించారు. ఈ రంగంలో అడుగుపెడుతున్న ఔత్సాహికులకు రుణ సదుపాయం కల్పించాలని బ్యాంక్‌లకు సూచించారు. వస్త్ర పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యం కలిగిన కార్మికులకు అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. 5ఎఫ్ విజన్‌ను ప్రధానమంత్రి ప్రతిపాదించారు. ఫామ్ టు ఫైబర్, ఫైబర్ టు ఫ్యాక్టరీ, ఫ్యాక్టరీ టు ఫ్యాషన్, ఫ్యాషన్ టు ఫారిన్. ఈ విజన్‌తో రైతులకు, నేత కార్మికులకు, డిజైనర్లకు, వ్యాపారులకు నూతన అవకాశాలు అందుబాటులోకి వస్తాయని ఉద్ఘాటించారు. వస్త్ర పరిశ్రమకు కావాల్సిన నూతన పరికరాల తయారీ కోసం ఐఐటీల వంటి విద్యా సంస్థలతో కలిసి పనిచేయాలని వ్యాపారులకు సూచించారు. భారత్ టెక్స్ ఇప్పుడు అంతర్జాతీయ కార్యక్రమంగా మారిందన్నారు. ఇందులో 120 దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారని తెలిపారు. హై%-%గ్రేడ్ కార్బన్, ఫైబర్ తయారీ దిశగా మన దేశం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

# ఒక తప్పు చేయాలంటే.. 3 చేద్దామంటున్నారు: సీఎం రేవంత్



అధికారులను ఇస్తారు. ఆ అధికారులు ఏ ఫైల్ వచ్చినా నోట్ ఫైల్ తయారు చేయడమే కాకుండా మాకు వివరించాలి. కానీ ఇవ్వాళ, రేపు అదేమీ ఉండటం లేదు.

**శిక్షణలోనే సివిల్ పంచాయతీలు..**

ఎంతో మంది అధికారులు ఎన్నో త్యాగాలు చేసి దేశానికి సేవచేశారు కాబట్టే మన దేశం ఇంతగా బలపడింది. ఆర్థికంగా నిలదొక్కుకుంది. నేడు వస్తున్న కొత్త తరం ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు రాజకీయ నాయకులనే కాదు, సమాజంలో ఉన్న చెడులన్నింటినీ కూడా ఆదర్శంగా తీసుకుంటున్నారు. కొత్తగా ఎంపికైన ఐఏఎస్, ఐపీఎస్‌లు శిక్షణలో ఉన్నప్పుడే పోలీసు స్టేషన్లకు వెళ్లి డ్రెస్ వేసుకుని కూర్చుని, సివిల్ పంచాయతీలు తెంచడానికి ప్రయత్నిస్తుండటం దురదృష్టకరం. కొందరిలోనైనా మార్పు రావాలనే ఈ విషయాలను ఈ వేదిక మీద పంచుకుంటున్నాను.

**ఏసీ అనే జబ్బు ఏమో..**

ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల క్షేత్రస్థాయి పర్యటనలను వారి సర్వీస్ బుక్స్‌లో రికార్డు చేయాలని సీఎస్‌ను పదేపదే కోరుతున్నాను. అసలిప్పుడు అధికారులు ఏసీ రూమ్‌ల నుంచి బయటికి వెళ్లడానికే వెనకాడుతున్నారు. నాకు తెలియదు.. అది ఏసీ అనే జబ్బు ఏమో. ఐఏఎస్, ఐపీఎస్ ఒక జిల్లాకు నేతృత్వం వహించినప్పుడు ప్రజల దగ్గరికి వెళితే వచ్చే అనుభవమే గొప్పది. ఆ తర్వాత ఒకరి తర్వాత ఒకరు పంపించే ఫైళ్లు చూడటమే ఉంటుంది. సచివాలయానికి వస్తే ప్రజలతో మాట్లాడే అవకాశం కోల్పోతారు.

**అధికారుల తీరుతో సంతోషంగా లేను**

నేను ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా జెడ్పీటీసీగా ఉన్నప్పుడు విశాలంగా ఉన్న ఆ జిల్లా ఒక మూల నుంచి మరో మూలకు అంబాసిడర్ కారులో చేరాలంటే ఏడెనిమిది గంటలు పట్టేది. ఆ రోజుల్లో ఐఏఎస్‌లు, ఐపీఎస్ అధికారులు అచ్చంపేట అడవుల్లోకి వెళ్లి ఆదివాసీల సమస్యలు తెలుసుకుని, మళ్లీ తిరిగి వచ్చేందుకు రోజులు పట్టేది. అప్పట్లో నేతల కంటే అధికారులే ప్రజలతో మమేకమయ్యేవారు. కలెక్టర్ వద్దకు వెళ్తే తమ సమస్య పరిష్కారం అవుతుందన్న గొప్ప నమ్మకం ప్రజల్లో ఉండేది. కలెక్టర్ తమ గూడేనికి వచ్చి సమస్యలు విన్నారని గొప్పగా చెప్పుకునేవారు. శిక్షణ ఐపీఎస్‌లకు కానిస్టేబుల్ డ్యూటీలు వేసి నైట్ పెట్రోలింగ్ వంటి క్షేత్రస్థాయి విధుల్లో ఉండే సాధకబాధకాలపై అవగాహన కల్పించేవారు. ఇప్పుడు వ్యవస్థ ఎక్కడికి పోతోందో నాకు తెలియదుగానీ.. జరుగుతున్న పరిణామాలు, అధికారుల వ్యవహార శైలితో నేను సంతోషంగా లేను. నేను అందరి గురించి మాట్లాడటం లేదు. సీఎంగా నాకున్న పరిమిత అనుభవాన్ని పంచుకుంటున్నాను.

**నిబద్ధత గల అధికారులకు గుర్తింపు ఉంటుంది**

అధికారుల ఆలోచనలో, విధానంలో మార్పు రావాలి. నిబద్ధత గల అధికారికి తప్పకుండా గుర్తింపు ఉంటుంది. వచ్చీ రాగానే పోస్టింగ్ రాకపోవచ్చు. రాష్ట్రానికి, ప్రజలకు ఏమైనా చేయాలనుకున్నప్పుడు నిబద్ధత గల అధికారి ఎక్కడ ఉన్నాడో వెతికి మరీ పోస్టింగ్ ఇస్తాం. మా పనితీరు బాగుండాలంటే అధికారుల పనితీరు బాగుండాలి. మేం విధాన నిర్ణయాలు చేయగలం. అమలు చేయాల్సింది అధికారులే. సీనియర్, రిటైర్డ్ ఐఏఎస్‌లతో సమావేశాలు నిర్వహించి వారి అనుభవాలను ఇప్పటి అధికారులకు తెలియజేయానికి ఏర్పాట్లు చేయాలి. ప్రజలకు ఉపయోగపడే, పేదోడికి సహాయపడాలనే ఆలోచన చేయాలి. అంతేతప్ప ఏ విధంగా అడ్డు వేయాలి, ఏవిధంగా ఇబ్బంది పెట్టాలి, ఏ విధంగా నెగిటివ్ కామెంట్స్ రాయాలనే ఆలోచన తగ్గించుకుని సానుకూల దృక్పథం చూపితే చాలా కాలం గుర్తుండిపోతారు.

**ఈ పుస్తకం నుంచి ఎంతో నేర్చుకోవచ్చు**

రిటైర్డ్ ఐఏఎస్ అధికారి గోపాలకృష్ణనాయుడు తన జీవిత కాల అనుభవాలన్నీ నిక్షిప్తం చేసి తీసుకొచ్చిన ఈ పుస్తకం దేశానికి సేవలు అందించబోయే ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, రాజకీయ నాయకులకు బైబిల్, ఖురాన్, భగవద్గీత వంటిది. ఆరు దశాబ్దాల తన అనుభవాలను ఒక పుస్తకంలో నిక్షిప్తం చేయడం క్లిష్టమైన పని. ఇందులో గోపాలకృష్ణ విజయవంతం అయ్యారు. దేశ తొలి ప్రధాని నెహ్రూ నుంచి ప్రస్తుత ప్రధాని మోదీ వరకు అందరితో తనకున్న అనుభవాలను ఆయన పుస్తకరించారు. కొత్తగా సర్వీస్‌లో చేరే అధికారులు ఇలాంటి అనుభవాలను చదవడం ద్వారా ఎంతో నేర్చుకోవచ్చు.

**వారి బాటలో నడవాలి..**

మాజీ ఐఏఎస్ శంకరన్ అణగారిన వర్గాల పట్ల నిబద్ధతతో పనిచేసి గొప్ప పేరు సాధించారు. మరో మాజీ ఐఏఎస్ టీఎన్ శేషన్ దేశంలో ఎన్నికల సంఘం ఒకటి ఉందని అందరికీ తెలియజేసిన గొప్ప అధికారి. ఆర్బీఐ గవర్నర్‌గా, ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా మన్మోహన్ సింగ్ తీసుకున్న నిర్ణయాలే నేడు దేశం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారబోవడానికి బాటలు వేసింది. వారి అనుభవాల నుంచి నేటి ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు నేర్చుకోవాలి..” అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్ శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# డిస్కంల నష్టాలు 67,276 కోట్లు

**వీటిలో టీజీఎస్పీడీసీఎల్ నష్టాలు రూ.47,239.15 కోట్లు..**

**టీజీఎన్పీడీసీఎల్‌వి రూ.20,036.92 కోట్లు**

**విద్యుత్ కొనుగోళ్లకు అధిక వ్యయం చేయడమే కారణం**

**ఈఆర్సీకి నివేదించిన దక్షిణ, ఉత్తర తెలంగాణ డిస్కంలు**



హైదరాబాద్: రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)లు ఆర్థిక సంక్షోభం అంచున కొట్టుమిట్టాడుతున్నాయి. ఏటేటా పేరుకుపోతున్న నష్టాలు కొండలాగా పెరిగి చివరకు డిస్కంలను దివాళా పట్టించేలా మారాయి. ఉత్తర/దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎన్పీడీసీఎల్ / టీజీఎస్పీడీసీ ఎల్)లు రాష్ట్రంలో విద్యుత్ సరఫరా చేస్తున్నాయి. ఏటేటా పెరిగిపోతున్న రెండు డిస్కంల ఆర్థిక నష్టాలు 2023%-%24 నాటికి రూ.67,276.07 కోట్లకు ఎగబాకాయి. రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ)కి ఇటీవల రెండు డిస్కంలు సమర్పించిన 2025%-%26కి సంబంధించిన డిస్ట్రిబ్యూ షన్ బిజినెస్, వీలింగ్ టారిఫ్ ప్రతిపాదనలపై విద్యుత్ రంగ నిపుణుడు ఎం.వేణుగోపాల్ రావు లేవనెత్తిన పలు అభ్యంతరాలకు వివరణ ఇస్తూ ఈ వివరాలు వెల్లడించాయి.

**నష్టాల్లో దక్షిణ తెలంగాణ డిస్కం టాప్**

దక్షిణ తెలంగాణలోని ఉమ్మడి ఐదు జిల్లాల్లో వినియోగదారులకు విద్యు త్ సరఫరా చేసే టీజీఎస్పీడీసీఎల్ 2023%-%24లో రూ.4,909. 53 కోట్ల నష్టాలను మూటగట్టుకోగా.. సంస్థ మొత్తం నష్టాలు రూ.47,239.15 కోట్లకు ఎగబాకాయి. ఇక ఉత్తర తెలంగాణలోని ఐదు ఉమ్మడి జిల్లాల్లో విద్యుత్ సరఫరా చేసే టీజీఎన్పీడీసీఎల్ 2023%-%24లో రూ.1441.18 కోట్ల నష్టాల ను చవిచూడగా మొత్తం రూ.20,036.92 కోట్లకు పెరిగిపోయాయి. అంటే, రెండు డిస్కంలు కలిపి 2023%-%24లో రూ.6350.71 కోట్ల నష్టాలను మూటగట్టుకున్నట్టు ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఏటేటా నష్టాలు ఇదే తీరులో కొనసాగితే మరో ఐదారేళ్లలో నష్టాల మొత్తం రూ.లక్ష కోట్లకు చేరే సూచనలు కనిపిస్తున్నాయి.

**సర్కారు అదనపు సహాయం ఇస్తేనే..**

పెరిగిన విద్యుత్ డిమాండ్‌కు తగ్గట్లు వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడం కోసం విద్యుత్ కొనుగోళ్లకు అధిక వ్యయం చేయడంతోనే భారీ నష్టాలను చవిచూడాల్సి వచ్చిందని రెండు డిస్కంలు స్పష్టం చేశాయి. అయితే, ప్రభుత్వ శాఖలకు సరఫరా చేసిన విద్యుత్‌కి సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు టీజీఎస్పీడీసీఎల్ పేర్కొంది. వివిధ గ్రాంట్లు, పథకాల కింద ప్రభుత్వం అదనపు సహాయాన్ని అందిస్తే నష్టాలను అధిగమిస్తామని టీజీఎస్పీడీసీఎల్ వివరించింది.

# మోదీ-ట్రంప్ భేటీ తర్వాతే భారత్‌కు అమెరికా భారీ షాక్!



భారత ప్రధాని నరేంద్రమోదీ అమెరికా పర్యటన అలా ముగించి ఇలా వచ్చారో లేదో.. భారత్‌కు ట్రంప్ భారీ షాకిచ్చారు. భారత్, బంగ్లాదేశ్‌తో పాటు ప్రపంచంలోని పలు దేశాలకు అందించే మిలియన్ డాలర్ల నిధుల్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ శాఖ బాధ్యతలను ప్రపంచ కుబేరుడు ఎలోన్ మస్క్ నిర్వహిస్తున్నారు. ఎలోన్ మస్క్ సూచన మేరకు ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రధాని మోదీ గతవారం అమెరికాలో పర్యటించారు. పర్యటన సమయంలో ఇద్దరు నేతలు అమెరికా-భారత్ సంబంధాలను బలోపేతం చేసేలా ముఖ్యమైన ప్రకటనలు చేశారు. ఈ తరుణంలో ట్రంప్ నేతృత్వంలోని ప్రభుత్వం భారత్‌లో ఓటర్ల సంఖ్యను పెంచడానికి కేటాయించే 21 మిలియన్ల డాలర్లను, బంగ్లాదేశ్ రాజకీయాల్ని బలోపేతం చేసేందుకు ఉద్దేశించిన 29 మిలియన్ల డాలర్ల మొత్తాన్ని తగ్గించాలని అమెరికా నిర్ణయించినట్లు ఎలోన్ మస్క్ ప్రభుత్వ సామర్థ్య విభాగం డోజ్ ఆదివారం ప్రకటించింది. ఇదే విషయాన్ని డోజ్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది. కాగా, డొనాల్డ్ ట్రంప్‌ని ప్రధాని మోదీని కలిసిన కొద్ది రోజులకే ఈ ప్రకటన రావడం గమనార్హం. మరోవైపు బంగ్లాదేశ్‌లో, రాజకీయ స్థిరత్వాన్ని పెంపొందించడానికి, ప్రజాస్వామ్య పాలనను మెరుగు పరచడానికి రూపొందించిన కార్యక్రమంలో భాగంగా అమెరికా ఆదేశానికి 29 మిలియన్ డాలర్లను కేటాయిస్తుండేది. తాజాగా ఆ నిధుల కేటాయింపుల్ని ట్రంప్ ప్రభుత్వం రద్దు చేసింది. హింసాత్మక నిరసనల మధ్య షేక్ హసీనా నేతృత్వంలోని ప్రభుత్వాన్ని సైన్యం గద్దె దించడంతో దేశం రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. హసీనా భారత్‌కు వచ్చిన తర్వాత మొహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఇప్పుడు దేశాన్ని పాలిస్తున్నప్పటికీ, రాజకీయ అస్థిరత కొనసాగుతోంది. అమెరికా ప్రభుత్వం తన విదేశాంగ విధాన వ్యూహాల్లో భాగంగా వివిధ దేశాలలో ప్రజాస్వామ్యం, పాలన కార్యక్రమాలకు తరచుగా నిధులు సమకూరుస్తుంది. అలా భారత్‌లో ఓటింగ్ శాతం పెరగడానికి డబ్బు ఖర్చు చేస్తుంది. తద్వారా ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకుంటుంది. భారత్‌లాంటి ప్రజాస్వామ్య దేశాల్ని ప్రోత్సహించడం ద్వారా చైనా వంటి దేశాల ప్రభావాన్ని ఎదుర్కొనే అవకాశం ఉంటుంది.

## ‘మిగులు’ రాష్ట్రంగానే అప్పగించాం

అప్పుల కుప్ప అయిందన్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్యలను తిప్పికొడుతూ.. ఆదివారం కేటీఆర్ బహిరంగ లేఖ విడుదల చేశారు.

**తెలంగాణ ముఖచిత్రాన్ని మార్చాం**

‘గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుగా తెచ్చిన ప్రతి పైసాను పెట్టుబడిగా వినియోగించి మా ప్రభుత్వం విప్లవాత్మకమైన మార్పులు తెచ్చింది. సమైక్య రాష్ట్రంలో తీవ్ర విధ్వంసానికి గురైన తెలంగాణ ముఖచిత్రాన్ని, తెలంగాణ ప్రజల బతుకు చిత్రాన్ని సమూలంగా మార్చి దేశంలోనే అగ్రగామిగా నిలిపాం. అప్పులున్నంత మాత్రాన ఒక రాష్ట్రం వెనకబడినట్టు కాదు. తెచ్చిన అప్పుతో తాగు, సాగునీటి కష్టాలను శాశ్వతంగా తొలగించే ప్రాజెక్టులను నిర్మించాం. భారీ విద్యుత్ ప్లాంట్ల నిర్మాణానికి, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాల కల్పనకు నిధులను ఉపయోగించాం’ అని వివరించారు. కేంద్ర ప్రభుత్వం లాగా తెచ్చిన అప్పులతో కార్పొరేట్ శక్తుల లక్షల కోట్ల రుణాలు మాఫీ చేయలేదని అన్నారు.

**కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం**

కేంద్ర బడ్జెట్లో, రైల్వే కేటాయింపుల్లో బీజేపీ ప్రభుత్వం తెలంగాణ పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ ఖజానా నింపే స్థాయికి తెలంగాణను తీర్చిదిద్దితే, బహుమానంగా అవమానాలు మిగిలిస్తున్నారా? అని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్‌లో పసుపు బోర్డుకు ఒక్క పైసా కేటాయించలేదని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సొంత ఖర్చులతో చేపట్టిన మిషన్ భగీరథ ద్వారా వందశాతం ఇళ్లకు మంచినీళ్లిస్తే, దాన్ని కూడా జల్ జీవన్ మిషన్ కింద 38 లక్షల నల్లా కనెక్షన్లు ఇచ్చామని కేంద్రం ఖాతాలో వేసుకోవడం విడ్డూరంగా ఉందని కేటీఆర్ విమర్శించారు. ఆదిలాబాద్ జిల్లాలో మూతపడ్డ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను తెరిపించాలని కోరినా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలను గెలిపించినా దక్కిందేమీ లేదని అన్నారు.

## రాహుల్ గాంధీపై బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

కరీంనగర్: రాహుల్ గాంధీ కులం, మతం, జాతి లేనివాడంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వదేశీ మేళా ముగింపు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. తెలంగాణలో కులం, మతంపై చర్చ జరుగుతుండటం దురదృష్టకరం. 1994లో మోదీ కులాన్ని బీసీగా మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. “రాహుల్ తల్లి సోనియా గాంధీ క్రిస్టియన్. రాహుల్ తాత ఫిరోజ్‌ఖాన్ గాంధీ. రాహుల్ మాత్రం బ్రాహ్మణ్ అంటున్నారు. రాజీవ్ గాంధీ తండ్రి ముస్లిం అయితే.. రాహుల్ గాంధీ కూడా ముస్లిం అవుతారు. తండ్రి కులమే కొడుకుకు వస్తుందన్న కాంగ్రెస్ నేతలు సమాధానం చెప్పాలి. నరేంద్ర మోదీ పక్కా ఇండియన్” అంటూ బండి సంజయ్ వ్యాఖ్యానించారు. 10 శాతం ముస్లింలను బిసీలుగా మార్చారు. బీసీలకు ఇచ్చేది 32 శాతమే. 42 శాతం ఎలా అవుతుంది?. లవ్ జిహాదీ, మత మార్పిడిలకు వ్యతిరేకంగా మహారాష్ట్ర తరహాలో తెలంగాణలోనూ చట్టం రావాలి. హిందూ బీసీలకు 42 శాతం ఇస్తే కేంద్రం సహకరిస్తుంది. మమ్మల్ని మతతత్వ వాదులు అన్నా పర్వాలేదు” అని బండి సంజయ్ చెప్పారు.

## ప్రసంగాలు కాదు, యువతకు ప్రోత్సాహం కావాలి

**డ్రోన్ల తయారీ రంగంలో మనం బలమైన పోటీదారుగా ఎదగాలి**


**కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సూచన**

న్యూఢిల్లీ: కృత్రిమ మేధ(ఏఐ)పై కేవలం మాటలు చెబితే సరిపోదని, నిర్మాణాత్మక కార్యాచరణ కావాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టంచేశారు. మన పోటీదార్లు ఏఐలో నూతన సాంకేతిక విధానాలతో ముందుకు దూసుకెళ్తుంటే, మన ప్రధాని నరేంద్ర మోదీ టెలిప్రాంప్టర్‌తో ప్రసంగాలు ఇవ్వడానికే పరిమితం అవుతున్నారని ఆక్షేపించారు. మన దేశంలో ప్రతిభకు కొదవ లేదని, కావాల్సిందల్లా ప్రోత్సాహమేనని సూచించారు. బలమైన ఉత్పత్తి వ్యవస్థను నిర్మించాలన్నారు. ఉత్త మాటలు పక్కనపెట్టి, నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని, తద్వారా మన యువతకు ఉద్యోగావకాశాలు కల్పించవచ్చని తెలిపారు. ఈ మేరకు రాహుల్ శనివారం ‘ఎక్స్’లో పోస్టు చేశారు. యుద్ధరీతుల్లో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టేలా డ్రాగన్ దేశం చైనా అత్యాధునిక డ్రోన్ల ఉత్పత్తి ప్రారంభించిందని వెల్లడించారు. డ్రోన్ల తయారీ రంగంలో మనం బలమైన పోటీదారుగా ఎదిగేలా ఒక సమగ్ర వ్యూహాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డ్రోన్ టెక్నాలజీపై 9 నిమిషాల నిడివి గల వీడియోను రాహుల్ గాంధీ షేర్ చేశారు. భవిష్యత్తు అవసరాల కోసం ఇలాంటి సాంకేతికతను అభివృద్ధి చేయగల ప్రతిభ, ఇంజనీరింగ్ స్కిల్స్ ఇండియాకు ఉన్నాయని స్పష్టంచేశారు. పార్లమెంట్ సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై తాను మాట్లాడిన వీడియోను సైతం రాహుల్ గాంధీ షేర్ చేశారు. యుద్ధ రంగంలో డ్రోన్ల ప్రాధాన్యతను ఆయన ఈ వీడియోలో ప్రస్తావించారు.




## అమెరికా నుంచి అమృత్‌సర్‌కు.. 116మంది భారత అక్రమ వలసదారుల రాక

అమృత్‌సర్: అమెరికా నుంచి భారత అక్రమ వలసదారులతో కూడిన రెండో విమానం శనివారం రాత్రి 11.30 గంటల సమయంలో అమృత్‌సర్ విమానాశ్రయంలో ల్యాండయింది. రాత్రి 10 గంటలకు రావాల్సిన ఈ విమానం ఆలస్యమైంది. ఈ విమానంలో 119 మంది వలసదారులను పంపుతామని అమెరికా అధికారులు ప్రకటించినా, 116 మంది మాత్రం వచ్చినట్లు అధికారులు తెలిపారు. వీరిలో అత్యధికంగా పంజాబ్‌కు చెందిన 65 మంది ఉన్నారు. ఆ తర్వాత హర్యానాకు చెందిన 33 మంది, గుజరాత్ నుంచి 8 మంది, యూపీ, గోవా, మహారాష్ట్ర, రాజస్తాన్‌ల నుంచి ఇద్దరు చొప్పున, హిమాచల్ ప్రదేశ్, జమ్మూకశ్మీర్ నుంచి ఒక్కొక్కరు చొప్పున ఉన్నారు. వీరంతా 18%-%30 ఏళ్ల మధ్య వారేనని అధికార వర్గాలు తెలిపాయి. అమెరికా నుంచి మొదటి విడతలో ఈ నెల 5న 104 మంది అక్రమ వలసదారులు భారత్‌కు రావడం తెలిసిందే.



## నూతన వధూవరులు శివకుమార్ - చైతన్య లను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్

రంగారెడ్డి జిల్లా వార్తా మిర్రర్ ప్రతినిధి (ఏలే భాస్కర్)...

సంస్థాన్ నారాయణపూర్ గ్రామానికి చెందిన గుర్రం నరసింహ - మనెమ్మల కుమారుడు, కోడలు శివకుమార్ - చైతన్య లను నాగోల్ క్రాస్ రోడ్ లోని అనంతుల అంజిరెడ్డి కన్వెన్షన్ హాల్లో మాజీ ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ కర్నే ప్రభాకర్, సంస్థాన్ నారాయణపూర్ గ్రామ మాజీ సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వార్త మిర్రర్ ప్రతినిధి ఏలే భాస్కర్, రాచకొండ రవీంద్ర చారి, కొండ గిరి గౌడ్, శివప్రసాద్, నారాయణపూర్ మార్కండేయ దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి గుర్రం వెంకటేశం, కర్నాటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)



తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ జాతిపిత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా కెసిఆర్ అభిమానులు, తెలంగాణ ప్రజలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహానాయకుని జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించాలని తెలిపారు, ఈ సందర్భంగా డా,ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణలోని ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించి, తెలంగాణ వ్యాప్తంగా ఎన్నో ప్రాజెక్టులు నిర్మించి, కొత్త జిల్లాలు ఏర్పాటు చేసి కలెక్టరేట్ కార్యాలయాలు నిర్మించి, ప్రతి జిల్లా లో మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసి, తెలంగాణ భవిష్యత్తు కోసం రేపటి తరం ఆరోగ్యంగా ఉండాలని న్యూట్రిషన్ కిట్లు, కేసీఆర్ కిట్లు అందించి, దేశంలోనే తెలంగాణ అని నెంబర్ వన్ స్థాయిలో నిలబెట్టిన ఘనత కేసీఆర్ దే అని అన్నారు.

## కెసిఆర్ జన్మదినం సందర్భంగా పెన్సిల్ ఆర్ట్ తో కేసీఆర్ చిత్రపటానికి గీసి అభిమానాన్ని చాటుకున్నారు మందుగుల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)



బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ గారి జన్మదినం సందర్భంగా సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన ప్రముఖ కళాకారుడు (ఆర్టిస్ట్) మందుగుల



శ్రీనివాస్ తన అభిమానాన్ని చాటుతూ పెన్సిల్ తో కేసీఆర్ చిత్రపటాన్ని గీసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంతకుముందు కూడా శ్రీనివాస్ ఎందరో ప్రముఖల చిత్రాలను కర్నే ప్రభాకర్, డాక్టర్ గాదరి కిషోర్ కుమార్, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గొల్లూరి గణేష్ సాగర్, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, ఎంతోమంది ప్రముఖుల చిత్రపటాలను గీస్తూ అందరి మన్ననలు పొందుతున్నాడు. పెన్సిల్ ద్వారా తను ఎందరివో ప్రముఖుల,రాజకీయ నాయకుల, క్రీడాకారుల చిత్రాలు గీస్తున్నాడు శ్రీనివాస్.. తన ప్రతిభను అందరూ అభినంధిస్తున్నారు.





## గిరిజనుల ఆరాధ్య దైవమే శ్రీ సంతు సేవాలాల్ కడప గండి తండలో సంతు సేవాలాల్ జయంతి ఉత్సవాలు.

సంస్థాన్ నారాయణపుర్, ఫిబ్రవరి 16( వార్త మిర్రర్ నెట్వర్క్ ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్ ):

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలంలోని కడప గండి తండాలో సంతు సేవాలాల్ జయంతి ఉత్సవాల సందర్భంగా మహిళలు గిరిజన తండా పెద్దలు ఆధ్వర్యంలో ఘనంగా తండాలో ర్యాలీ నిర్వహించుకున్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని కోరారు,గిరిజనుల ఆరాధ్య దైవమైన సంతు సేవాలాల్ మందిరాలు ఏర్పాటు చేయాలన్నారు,మండల స్థాయిలో సంతు సేవాలాల్ కమ్యూనిటీ భవనాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసుకున్న ఆలయంలో పూజా కార్యక్రమాలు చేపట్టారు అలాగే గిరిజన మహిళలచే ఉరేగింపుతో సేవాలాల్ ని దర్శించుకొని మొక్కులను తీర్చుకున్నారు,ఈ కార్యక్రమంలో కడప గండి తండా గిరిజనులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మహానగరంలో నీటి దోపిడీ

- ఇష్టారాజ్యంగా బోర్ల తవ్వకాలు భూగర్భ జలాలను తోడేస్తున్న నీటి వ్యాపారాలు
- ట్యాంకర్ల ద్వారా జోరుగా అమ్మకాలు
- అక్రమార్కులకు చుట్టంగా మారిన వాల్టా చట్టం
- చోద్యం చూస్తున్న అధికారులు





శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :

ఎండాకాలం వచ్చింది అంటే నగరంలో నీటి కొరత ఏర్పడుతుంది. ఇదే అదునుగా భావిస్తున్న అక్రమాన్యులు నీటి దోపిడిక దిగుతున్నారు. ట్యాంకర్లు పెట్టి నిచ్చలవిడిగా నీటి అమ్మకాలు సాగిస్తున్నారు. మహా నగరంలో ట్యాంకర్ల దందా జోరుగా సాగుతుంది. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకున్న అక్రమార్కులు నీటి వ్యాపారానికి తెరతీశారు. వాల్టా చట్టానికి తిలోదకాలు ఇస్తూ అనధికారికంగా బోర్లను ఏర్పాటు చేసి నిత్యం పదుల సంఖ్యలో ట్యాంకర్ల ద్వారా నీటిని తరలిస్తున్నారు. నిరోధించాల్సిన సంబంధిత అధికారులు మిన్నకుండి చోద్యం చూస్తున్నారన్న విమర్శలున్నాయి. నీటిని అక్రమంగా విక్రయిస్తూ సొమ్ములు చేసుకుంటున్న వారికీ అనుమతులు ఇచ్చింది. ఎవరు ? రోజుకు ఎన్ని ట్యాంకర్లు తోడుకోవచ్చు.అనేది అధికారులకే తెలియాలని సామాన్యులు అంటున్నారు. అనునిత్యం పదుల సంఖ్యలో నూతనంగా బోర్ల తవ్వకాలు సాగుతున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండానే తవ్వకాలు సాగిస్తున్నారు. వాల్టా రట్టు ప్రకారం కొత్తగా బోరు వేయాలనుకునే వారు విధిగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుండి అనుమతులు తీసుకున్న తర్వాతనే. బోర్డు వేసుకోవాల్సి ఉంటుంది. కానీ శేరిలింగంపల్లి మండలంలో అలాంటి నిబంధనలు ఏమీ పట్టకుండానే అధికారుల అనుమతులు లేకుండానే ఇష్టానుసారంగా బోర్లు వేస్తూ నీటి దందా చేస్తున్నారు. అడుగంటుతున్న భూగర్భ జలాలు......కొందరు వ్యక్తులు వీటి వ్యాపారాన్ని ఎంచుకొని ట్యాంకర్ల ద్వారా నీటిని అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. అంతేకాదు రాత్రి పగలు అనే తేడాలేకుండా నీటిని తోడేస్తున్నారు. సంపుల్లో నింపి అక్కడి నుండి. బయటకు సరఫరా చేస్తున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో భూగర్భ జలాలు ఇంకిపోయి భవిష్యత్ తరాలకు ముప్పు ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. శేరిలింగంపల్లి. మండల పరిధిలోని భానామెట్, ఇజ్జత్ నగర్, పర్వత్ నగర్ సున్నం చెరువు ప్రాంతాల్లో ఈ నీటి వ్యాపారం యదేచ్ఛగా సాగుతున్నా ఆదికారులు మాత్రం పట్టించకోవడం లేదని, రోజుకు లక్షల గ్యాలన్ల నీటిని తోడేయడం ప్రమాదమని పర్యావరణ వెత్తలు ఆరోపిస్తున్నారు.ఇలా అక్రమార్కులు చేస్తున్న నీటి వ్యాపారం వల్ల తమకు సరిగా నీరు రావడం లేదని చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఇగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరు తమా అపార్ట్మెంట్ల ముందు బోరును ఏర్పాటు చేసి ట్యాంకర్ల ద్వారా నీటీని సరఫరా చేస్తున్నారు.ట్యాంకర్లకు ట్యాంకర్ల ద్వారా నీటి దోపిడి..నగరంలో వాటర్ బోర్డు అందించే ట్యాంకర్లు ఆలస్యం అవుతుండడంతో ప్రయివేట్ ఆపరేటర్లు దోపిడీకి దిగుతున్నారు. వాస్తవానికి వాటర్ బోర్డు సరఫరా చేసే బ్యాంకర్ 10 వేల లీటర్ల ట్యాంకర్లకు మా– 350 తీసుకుంటోంది. స్థానికంగా వాటర్ బోర్డు బ్యాంకర్లు అందుబాటులో లేక చాలామంది ప్రయివేట్ ట్యాంకర్ల పై ఆధారపడుతున్నారు.దీన్ని అవకాశంగా తీసుకున్న ట్యాంకర్ వాళ్ళు ఒక్కో ట్యాంకర్ కు 2,500 వరకు వసూలు చేస్తున్నారు. నీటి దలారులకు అధికారులకు ఉన్న సత్సంభాలతో నీటి వ్యాపార%శీ% జోరుగా సాగుందనీ స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని అక్రమ నీటి వ్యాపారులకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.నేనూ సెలవులో ఉన్నా – అర్ ఐ శ్రీనివాస్..........అక్రమ నీటి వ్యాపారుల గురించి శేరిలింగంపల్లి అర్ ఐ శ్రీనివాస్ ను వివరణ కోసం సంప్రదించగా నేనూ లేను సెలవులో ఉన్నానని, ఇదేమైనా కొంపలు మునిగే పనా వచ్చాక చూస్తా ఆధారాలుంటే వార్త రాయి అంటూ దురుసుగా సమాధానం చెప్పాడు. ఇలా భాద్యతాయుతమైన అధికారి ఇలా సమాధానం చెప్పడం లో అంతర్యమేమిటో నని స్థానికులు అంటున్నారు.

# కేంద్ర బడ్జెట్ కు నిరసనగా 18,19 తేదీలలో నిరసనలు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 16:–( వార్త మిర్రర్)

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కు నిరసనగా ఈనెల 18, 19 తేదీలలో మండల కేంద్రాలలో ధర్నాలు నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బడ్జెట్లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఈ విషయంపై ప్రజలను చైతన్యపరిచేందుకు ఈనెల 18 19 తేదీలలో మండల స్థాయిలో ధర్నాలు నిర్వహించాలని కోరారు. తెలంగాణకు బడ్జెట్ కేటాయింపులు అన్ని రంగాలలో కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ బీహార్ రాష్ట్రాలకు మాత్రమే బడ్జెట్లో వరాలు కురిపించారని, దేశంలో అనేక రాష్ట్రాలు ఉన్నాయని వాటి సంక్షేమం కోసం బడ్జెట్లో కేటాయింపులు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగట్టేందుకు ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈనెల 18 మండల కేంద్రాలలో ధర్నాలు నిర్వహించాలని 19వ తేదీన నియోజవర్గ కేంద్రాలలో ధర్నాలు నిర్వహించాలని కోరారు. 19వ తేదీన మిర్యాలగూడ



నియోజకవర్గ కేంద్రంలో జరిగే ధర్నాకు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పాదురీ శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, రేమిడాల పరశురాములు, రొండి శ్రీనివాస్, ఆయూబ్, నాయకులు తిరుపతి రామ్మూర్తి, దయనంద్, కరిమున్నిసా, కోడి రెక్క మల్లయ్య, పల్లా బిక్షం, గోవర్దనా, లక్ష్మీనారాయణ, వెంకట్ రెడ్డి, సైదా నాయక్, రామారావు తదితరులు పాల్గొన్నారు

## మద్యం కంటే తాటికల్లు సేవించడమే ఆరోగ్యం అంటున్న ఆరోగ్య నిపుణులు

### వారాంతర సెలవుల్లో గ్రామాలకు వెళ్లి తాటికల్లు సేవిస్తున్న నగర ప్రజలు





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

తెలంగాణలో తాటికల్లు రెండు ప్రాచీన కాలం నుండి ప్రత్యేకంగా వినియోగంలో ఉన్న పానీయాలు. వీటిని ప్రధానంగా తెలంగాణలో ప్రత్యేకంగా తాగుతారు. ప్రతి తాటికల్లు తనకంటూ ప్రత్యేక రుచి. ఆరోగ్య ప్రయోజనాలు కలిగి ఉంటుంది. తాటికల్లు తాగితే డయేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులకు యాంటీబయాటిక్ గా పనిచేస్తుందని ప్రజలు బలంగా నమ్ముతారు. నగరంలో నివసించే ప్రజలు జంక్ ఫుడ్స్, ఇతర చిరు పదార్థాలు వంటివి తీసుకుంటారు. దాంతో ఉదర సమస్యలతో బాధపడతారు. అలాంటి వారికి తాటికల్లు ఒక దివ్య ఔషధంలా పనిచేస్తుందని. తాటికల్లు లో ఉండే గుణాలు కడుపుని క్లీన్ చేస్తాయని నమ్ముతూ నగరంలో నివసిస్తున్న ప్రజలు వారంతా సెలవుల్లో గ్రామీణ ప్రాంతాల్లోకి వెళ్లి తాటికల్లును సేవిస్తున్నారు. మద్యం కంటే తాటికల్లు ఎంతో మేలు చేస్తుందని ఆరోగ్యా నిపుణులు తెలుపుతున్నారు



## కల్వకుర్తిలో ఈటల రాజేందర్ కు ఘన స్వాగతం

కల్వకుర్తి ఫిబ్రవరి వార్త మిర్రర్ ప్రతినిధి:– నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సగర సంఘం శంఖారావం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొనడానికి వెళ్తున్న మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు బిజెపి నేత ఈటెల రాజేందర్ కి కల్వకుర్తి మహబూబ్ నగర్ చౌరస్తాలో బిజెపి నాయకులు పెద్ద ఎత్తున ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి సత్తా చారడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు నీరుకంటి రాఘవేందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, నాయకులు బోడ నరసింహ, నరెడ్ల శేఖర్ రెడ్డి,బిజెపి పట్టణ అధ్యక్షులు బాబీ దేవ్, రవి గౌడ్, సురేందర్ గౌడ్, వివేకానంద,గంగాధర్, కృష్ణారెడ్డి, విజయ్,నరేష్ గౌడ్, శ్రీధర్, శ్రీకాంత్, చింటూ, సాయి,బీసీ సబ్ ప్లాన్ తాలూకా అధ్యక్షులు రాజేందర్, సదానందం గౌడ్, తదితరులు పాల్గొన్నారు,



## రాయికల్ లయన్స్ క్లబ్ కు ఉత్తమ బ్యానర్ ప్రజెంటేషన్ అవార్డు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 16మంచిర్యాల జిల్లా జన్నారంలో జరిగిన లయన్స్ క్లబ్ రీజన్ మీట్ కార్యక్రమంలో బ్యానర్ ప్రజెంటేషన్ భాగంలో భాగంగా కుంభమేళ విశిష్టతను ప్రదర్శించిన జగిత్యాల జిల్లా రాయికల్ లయన్స్ క్లబ్ కు ఉత్తమ బ్యానర్ ప్రజెంటేషన్ అవార్డు ను రీజన్ చైర్ పర్సన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి చేతుల మీదుగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్ అందుకున్నారు. ఉత్తమ కార్యదర్శి, కోశాధికారిగా కడకుంట్ల నరేష్, కట్ల నర్సయ్య, ఉత్తమ లయన్ దంపతులుగా మ్యాకల అనురాధ–రమేష్ అవార్డులను అందుకున్నారు. 2024 –25 సంవత్సర లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలక్షు గుర్తింపుగా అవార్డులు పొందారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు, లయన్స్ క్లబ్ సభ్యులు దాసరి గంగాధర్, కొమ్ముల ఆది రెడ్డి, వాసం ప్రసాద్, బొమ్మకంటి నవీన్, గంట్యాల ప్రవీణ్, కొత్తపెల్లి రంజిత్, వాసం స్వామి, ఆడేపు రాంప్రసాద్, ఎర్ర సుమన్, పారిపెల్లి శివ ప్రసాద్, సాంబారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు “జనార్ధనుడి”ఆర్థిక సహాయం:

- అధైర్య పడొద్దు అండగా నేను ఉంటాను
- బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

కల్వకుర్తి ఊర్కొండ ఫిబ్రవరి 16 వార్త మిర్రర్ ప్రతినిధి:– ఊర్కొండ మండలం ముచ్చర్లపల్లి గ్రామానికి చెందిన బక్క నాగమ్మ,రేవల్లి గ్రామానికి చెందిన మర్రికంటి నరసమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయాన్ని బీజేపి నాయకుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర నాయకులు నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు,కరాటే అసోసియేషన్ చైర్మన్, ముచ్చర్ల జనార్దన్ రెడ్డి బక్క నాగమ్మ, నరసమ్మ వారి ఆత్మకు శాంతి కలగాలని తెలిపి తక్షణ ఆర్థిక సహాయం గా రూ”10,000 రూపాయలు గ్రామ నాయకులకు ద్వారా మృతుల కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. భవిష్యత్తులో మృతుల కుటుంబాలకి అన్ని వేళల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల గ్రామ యువ నాయకులు కొండం సురేష్, నాగయ్య బాలరాజు మహేష్ చేన్నయ్య బక్క రాజు డి.రాములు, ఆర్ఎంపి డా”పరుశరాములు, మల్లేష్ యాదవ్, కావలి సాయిలు, రమేష్, చంద్రయ్య, రాఘమా రెడ్డి, లాలయ్య,మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా హైటెక్స్ లో రాగం వారి వివాహ మహెూత్సవం.

శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ : శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ సుజాత యాదవ్ దంపతుల ప్రధమ కుమారుడు రాగం అనిరుద్ యాదవ్, జాగృతి సాయి వివాహం హైదరాబాద్ లోని హైటెక్స్ లో అంగరంగ వైభవంగా జరిగింది. ఆదివారం ఉదయం 8.19 నిమిషాలకు ఈ జంట మూడుముళ్ల బంధంతో ఒకటి అయ్యారు. హైదరాబాద్ హైటెక్స్ లో వివాహమహెూత్సవ వేడుకకు రాజకీయ నాయకులు ప్రముఖులతో పాటు పారిశ్రామిక వేత్తలు,ఇరుగుపొరుగు రాష్ట్రాల నుంచి ప్రముఖులంతా విచ్చేసారు. పారిశ్రామిక దిగ్గజాలు ఈ వేడుకకు హాజరవుతుండడంతో భారీగా రక్షణ వలయాల్ని కూడా ఈ వేడుకల్లో ఏర్పాటు చేశారు. వేకువజాము 7 గం.ల నుంచే హైటెక్స్‌లో అతిధులతో పరిణయం హడావుడి మొదలైంది. ప్రముఖులంతా ఈ వివాహానికి హాజరయ్యి...వధూవరులకు తమ శుభాకాంక్షలు తెలియచేశారు. రాగం నాగేందర్ యాదవ్ వివాహానికి వచ్చిన ప్రముఖులను అందరినీ పలకరిస్తూ వివాహ వేడుకను అందంగా జరిగేలా చర్యలు చేపట్టారు. ఈ వేడుకకు రాజకీయ ప్రముఖులతో పాటు ఆయన అభిమానుల భారీ సంఖ్య రాకతో సందడి నెలకొంది. వివాహ వేడుకకు రాజకీయ ప్రముఖులు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క , మంత్రి పొన్నం ప్రభాకర్ , ఎంపి రఘునందన్ రావు , ఎంపి కొండా విశ్వశ్వర్ రెడ్డి , పిఏసీ ఛైర్మెన్, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ , ఎంపి అనిల్ కుమార్ రెడ్డి , మాజీ మంత్రి కేటీఆర్ , మాజీ మంత్రి హరీష్ రావు , మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ , మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి , జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల్



విజయ లక్ష్మి , మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్, మాజీ ఎంపి హన్మంత్ రావు , పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , ఎంబిసీ ఛైర్మెన్ జెరిపేటి జైపాల్ , మన్నే సతీష్ , ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి , ఎమ్మెల్యే సునీత లక్ష్మా రెడ్డి , స్పోర్ట్స్ అథారిటీ ఛైర్ పర్సన్ శివసేన రెడ్డి , తదితర డివిజన్ల కార్పొరేటర్లు, ఇతర పోలీస్ డిపార్ట్మెంట్ ఉన్నత అధికారులు పలువురు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



## మహనీయుల కలలు సహకారం చేసినప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( ధనుంజయ్ నేత ) ..ఫిబ్రవరి :16..

మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, 39 వ డివిజన్ లో మాజీ కార్పొరేటర్ మదారి సురేఖ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహనీయుల విగ్రహ స్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లిబిమాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్బంగా మాట్లాడుతూ సమాజంలో మహనీయుల సేవలను స్మరించుకోవడం మరియు వారి స్ఫూర్తిని ప్రోత్సహించడం లక్ష్యంగా, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల ద్వారా, సమాజంలో సమానత్వం, విద్య, మరియు సామాజిక న్యాయం వంటి విలువలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు మాజీ కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు మరియు భారీగా హాజరైన పార్టీలకు అతీతంగా నాయకులు మరియు కార్యకర్తలు సబితా ఇంద్రారెడ్డి అభిమానులు పాల్గొన్నారు.



## చిన్ననాటి స్నేహితురాలికి చేయుత

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 16

చౌటుప్పల్ మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన 2001- 2002 10వ తరగతి పూర్వ విద్యార్థులు తమ స్నేహితురాలైన పోలోజు సంధ్యారాణి కూతురి వివాహ వేడుక యాదాద్రి భువనగిరి పట్టణ కేంద్రంలో అనసూయ కాన్వెన్షన్ జరిగిన విహహ వేడుకలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి స్నేహితురాలైన పోలోజు సంధ్యారాణికి కూతురు వివాహ వేడుక సందర్భంగా 26000/- రూపాయలను ఆర్థిక సహాయం గా అందజేయడం జరిగింది. అనంతరం స్నేహితులు అందరు కలిసి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం జరిగింది...





## కిష్టంపేట లో బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ జడ్ పి చైర్మన్

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 16

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన నల్లాల గంగారాం అనారోగ్యం తో బాధపడుతూ ఉండగా వారిని వారి స్వగృహం లో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొన్నారు. అదే గ్రామానికి చెందిన గుర్రం గంగారాం ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ... వారి వెంట జిల్లా నాయకులు పడిగేల గంగారెడ్డి, తురుగ శ్రీధర్ రెడ్డి, స్థానిక నాయకులు మండల మైనార్టీ అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, ఉపాధ్యక్షులు ఆడేపు హరికృష్ణ, కొల రాజు కుమార్, మారంపెల్లి గంగారాం, అరెవెల్లి వెంకన్న, పోలు మహేష్, గాజేంగి రాంచంద్రం, నల్లాల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు...



## పెద్దగోని వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపూర్,ఫిబ్రవరి 16(వార్త మిర్రర్ ప్రతినిధి ఉప్పల వెంకటేష్):యాదాద్రి భువనగిరి జిల్లాసంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రనికి చెందిన పెద్దగోని వెంకటేష్ గౌడ్ - సుగుణమ్మల కుమారుడు నరేష్ గౌడ్- గీత( సౌమ్య) దంపతుల వివాహము జైహింద్ ఫంక్షన్ హాల్ లో వారి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, ఎండి అక్బర్ అలీ, పెద్దగోనికిష్టయ్య గౌడ్, రమేష్ గౌడ్, చిలువేరే అంజయ్య, ఉప్పల ఆంజనేయులు, పెద్దగోని విష్ణు గౌడ్, మాధగోని బాలరాజు, బల్గూరి శివ, సింగం కృష్ణ, బద్దుల పెంటయ్య, మునురి రవి, బాలగోని గాలయ్య, తదితరులు పాల్గొన్నారు.




## ఏబీసీడీ వర్గీకరణను పై ప్రభుత్వం తీసుకుంటన్న చర్యలకు మంత్రికి కృతజ్ఞతలు చెప్పిన ... బొజ్జ రాకేష్

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ ఫిబ్రవరి 16 : తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను ఆదివారం దళిత జన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కో..ఆర్డినేటర్ బొజ్జ రాకేష్ నగరంలోని జూబ్లిహిల్స్ లో గల మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భ%శీ%గా మంత్రికి పుష్పగుచ్చాన్ని అందజేసి ఏబీసీడీ వర్గీకరణను కోసం ప్రభుత్వం తీసుకుంటన్న చర్యలను స్వాగతిస్తున్నామని తెలిపారు. 30 సంవత్సరాల సుదీర్ఘ మైన పోరాటానికి ఏబిసిడి వర్గీకరణ సుప్రీంకోర్టు ఆమోదించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అమలుపరిచినందుకు, బొజ్జ రాకేష్ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బొజ్జ రాకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆశా వర్కర్లు అనేక ఒత్తిడిలో ఎదుర్కొంటున్నారని, ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిత్యం ప్రజలకు సేవలు అందిస్తున్నారని, వారి పనితీరులో రాష్ట్ర ప్రభుత్వానికి అనేక అవార్డులు రివార్డులు వచ్చాయని, ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం లేక వారి సేవలకు గుర్తింపు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం వారి సేవలను గుర్తించి ఫిక్స్ వేతనం రూ. 18 వేలకు పెంచి వారికి సంక్షేమ పథకాలను అమలుపరిచి, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. రాష్ట్రంలో 3000 ఆశా వర్కర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని వెంటనే భర్తీ చేసి, గ్రామస్థాయిలో ఉన్న నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని మంత్రికి వినతిపత్రాన్ని అందజేశారు. దీంతో మంత్రి స్పందిస్తూ కూడా తప్పకుండా వారి యొక్క సేవలను గుర్తించి వారికి తగిన న్యాయం చేస్తామని మంత్రి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దళిత జన స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు ఇప్పల కుమార్, ఉప్పల్ ఇంచార్జి మాజీద్, పులి శ్రీకాంత్, క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మనం నాటిన విత్తనం.. నేడు మర్రి చెట్టుగా మారుతోంది: ప్రధాని మోదీ

ఆదివారం దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన 'భారత్ టెక్స్ 2025' కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ప్రస్తుతం ప్రపంచంలో ఆరో అతిపెద్ద వస్త్ర ఎగుమతిదారుగా మనం ఉన్నామని తెలిపారు. మన వస్త్ర ఎగుమతులు రూ.3 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఇప్పుడు లక్ష్యం 2030 నాటికి దీనిని రూ. 9 లక్షల కోట్లకు తీసుకెళ్లడమేనని స్పష్టం చేశారు. భారతదేశం ప్రపంచంలో ఆరవ అతిపెద్ద వస్త్ర ఎగుమతిదారుగా ఎదిగిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. 2030 నాటికి రూ.9 లక్షల కోట్లకు పెంచడమే లక్ష్యమన్నారు. మా దృష్టి సాంకేతిక వస్త్ర రంగంపై ఉందన్న ప్రధాని, ఈ రంగంలో భారతదేశం తన ఉనికిని చాటుకుంటోందని అన్నారు

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం(ఫిబ్రవరి) న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన భారత్ టెక్స్ 2025 కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత్ మండపంలో మనం నాటిన విత్తనం ఇప్పుడు మర్రి చెట్టుగా మారే మార్గంలో ఉందని అన్నారు. భారత్ టెక్స్ ఇప్పుడు ఒక మెగా గ్లోబల్ టెక్స్‌టైల్ ఈవెంట్‌గా మారిందన్నారు. టెక్స్‌టైల్ పరిశ్రమ నాయకులు భాగస్వామ్యం చేసుకోవడానికి, సహకరించుకోవడానికి ఒక వేదికను అందిస్తుంది. ఇక్కడికి వచ్చే ప్రతి వ్యక్తికి స్థానికం నుండి ప్రపంచానికి వెళ్ళే అవకాశం లభిస్తోందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. భారత్ టెక్స్‌టైల్ రంగం ఒక ప్రధాన ప్రపంచ కార్యక్రమంగా మారిందని ప్రధాని మోదీ అన్నారు. 120 కి పైగా దేశాలు ఇందులో పాల్గొంటున్నాయని ప్రధానమంత్రి తెలిపారు. కేవలం రూ.75 కోట్ల పెట్టుబడితో 2,000 మందికి ఉపాధి లభించే అవకాశం ఉన్నందున, బ్యాంకింగ్ రంగం వస్త్ర పరిశ్రమకు మద్దతు అందించాలని ఆయన కోరారు.



## ఘనంగా శ్రీ సేవాలాల్ 286వ జయంతి భోగ్ బండారు కార్యక్రమం

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 16

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం దావనపల్లి గ్రామంలో శ్రీ సేవాలాల్ 286వ జయంతి సందర్భంగా ఆదివారం భోగ్ బండారు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యకులు శ్రీ సురేందేర్ నాయక్ మాట్లాడుతూ శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ బంజారాల ఐదవ ధర్మ గురువని, బంజారా సంస్కృతి వేషధారణ జీవన విధానాలతో పాటు యావత్ బంజారా జాతిని ఏకదాటికి తీసుకువచ్చిన మహనీయులని పేర్కొన్నారు. సేవాలాల్ చూపిన మార్గంలో నడుచుకోవాలని గ్రామ పెద్ద పూజారి బానోత్ హంజారియా, కిషన్ నాయక్, ఉప సర్పంచ్ భిక్యా నాయక్ పేర్కొన్నారు, గ్రామ సేవాలాల్ ట్రస్ట్ సభ్యులు బాణావత్ తిరుపతి నాయక్, హపావత్ గంగాధర్, రాజు, అంబాజీ, తిరుమల్, బలరాం, మాజీ సర్పంచ్ మల్లయ్య, వెంకటేష్, దేవేందర్, తిరుపతి, కొమురయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కుంభమేళాకు వెళ్లి తిరిగి వస్తూ రోడ్డు ప్రమాదంలో జగిత్యాల జిల్లా మహిళ మృతి



వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 16

మధ్యప్రదేశ్ లోని రేవా ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణానికి చెందిన వెంగళ ప్రమీల (58) రోడ్డు ప్రమాదంలో గాయపడగ చికిత్స పొందుతూ మృతి చెందారు. కుటుంబ సభ్యులతో కలిసి రెండు కార్ల లో ఉత్తర ప్రదేశ్ కుంభమేళాకు వెళ్లి వస్తుండగా ఒక కారుకు ప్రమాదం జరిగింది. చికిత్స పొందుతూ ప్రమీల మృతి చెందింది. ప్రమీలకు ఇద్దరు కుమారులు ఉన్నారు, ప్రమీల గోదావరి నది తీరాన కొబ్బరికాయలు అమ్ముతూ జీవనం సాగిస్తుంది. ఇటీవలనే ఆమె భర్త గుండెపోటుతో మృతి చెందాడు.



## బిజేపీ సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు భరత్ గౌడ్ పదవి ప్రమాణ వేడుకకు మెట్టుగూడ నుంచి తరలి వెళ్లిన బిజేపీ శ్రేణులు

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ ఫిబ్రవరి 16... బీజేపీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా నూతన అధ్యక్షులుగా నియమితులైన గుండగోని భరత్ గౌడ్ బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా మెట్టు గూడ డివిజన్ నుండి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతో బిజేపీ శ్రేణులు తరలివెళ్లారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజక వర్గం నుంచి పెద్ద ఎత్తున బీజేపీ, మహిళ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల మోర్చల నాయకులు, కార్యకర్తలు అభిమానులు, ప్రజలు ప్రతి పోలింగ్ బూతు నుండి పాల్గొన్న వారికి మహంకాళి జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి, దిశా కమిటీ సభ్యురాలు శారదామల్లేష్ అభినందలు తెలిపారు. ఇదే స్ఫూర్తి తో రాబోయే రోజులలో పాల్గొంటారని ఆశిస్తూ మహంకాళి జిల్లా బీజేపీ ని బలిష్టంగా తాయారు చేస్తారని పేర్కొన్నారు. అదే విధంగా సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజక వర్గంలోని, మెట్టు గూడ డివిజన్, తార్నాక డివిజన్, అడ్డ గుట్ట, డివిజన్ సీతాఫల్ మండి డివిజన్, బౌద్ధ నగర్ డివిజన్ లలో బీజేపీ పార్టీ ప్రథమ స్థానంలో ఉంచుతారని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ మహేష్, రీ. అదక్ష్యులు ఆదర్శ్ కుమార్, రామారావు జి నరసింహ, రవీందర్, రి. ప్రకాష్, మల్లికార్జున్, మహేష్, మహేందర్, హనుమంత్ రావు, శ్రీని వాస్, నరేష్ మాదిగ, గంగాధర్ యాదవ్, నాగలక్ష్మి,సరోజా, వరుణ్ యాదవ్, శ్రీనివాస్, శ్రీనివాస్, రామకృష్ణ, మానస్, నరేందర్ రెడ్డి, కోటి, గోపీ, పవన్, ఉదయ్, విశాల్, తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం జగిత్యాల ప్రజా వాణి రద్దు



వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 16జగిత్యాల కలెక్టరేట్లో సోమవారం నాడు (17.2.2025)నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావొద్దని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని అధికారులు ఎన్నికల విధులలో నిమగ్నమై ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేతబీ

వార్తా మిర్రర్ మోత్కూరు ఫిబ్రవరి 16 శిరిడీ దర్శనానికి వెళ్లి తిరిగొస్తుండగా రోడ్డు ప్రమాదంలో మరణించిన %-% బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 20,000 వేల ఆర్థిక సహాయం అందించిన ప్రముఖ వ్యాపారవేత్త ఎగమటి రామ్ రెడ్డి , డి సి సి ఉపాధ్యక్షుడు ఫైళ్ల సోమిరెడ్డి ....మోత్కూర్ మున్సిపాలిటీ కొండగడప గ్రామానికి చెందిన శాంశెట్టి కృష్ణమూర్తి కుటుంబం ఇటీవల శిరిడీ దర్శనం చేసుకుని తిరిగి వస్తుండగా జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 4 గురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. ఈ విషాదకర ఘటన పట్ల ప్రముఖ వ్యాపారవేత్త ఎగమటి రాంరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. బాధిత కుటుంబ సభ్యులను స్వయంగా కలుసుకుని, వారిని ఓదార్చి, అవసరమైన అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయనతో పాటు ఈ కార్యక్రమంలో AMC డైరెక్టర్ MD.సమీర్, కస్తూరి వీరస్వామి,ఎర్రబెల్లి యాదయ్య,కెమిడి సైదులు, కారుపోతుల వెంకన్న గౌడ్,యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు కొనతం నరేందర్ రెడ్డి,గాధగాని శ్రీను,అలకుంట్ల నర్సింహ,అలకుంట్ల శ్రీను,శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# డిజిటల్ ఇన్‌ఫ్రాపై పెట్టుబడులు పెట్టాలి

## నైపుణ్యాల అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టాలి

## రిమోట్ వర్కింగ్‌పై నిపుణుల అభిప్రాయాలు



న్యూఢిల్లీ: ఐటీ రంగంలో రిమోట్ పని విధానంతో ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాల్లో ప్రొఫెషనల్స్‌కు అవకాశాలు పెరుగుతున్న నేపథ్యంలో డిజిటల్ మౌలిక సదుపాయాలపై మరింతగా ఇన్వెస్ట్ చేయాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడ్డారు. అలాగే, అంతర్జాతీయ ప్రాజెక్టులను కూడా అందిపుచ్చుకునేలా ప్రొఫెషనల్స్ నైపుణ్యాలను మెరుగుపర్చడంపైనా, తగిన వేదికలను ఏర్పాటు చేయడంపైనా దృష్టి పెట్టాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దేశ, విదేశ మార్కెట్ల అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్యాల్లో శిక్షణ కల్పించేందుకు జాతీయ స్థాయిలో అయిదు సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌లను ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించారు. రిమోట్ ఐటీ వర్క్‌తో ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లోని నిపుణులకు అవకాశాలు లభించడంతో ఆదాయ ఆర్జన సామర్థ్యాలు మెరుగుపడి, సమ్మిళిత వృద్ధికి దోహదపడుతుందని టెక్ మహీంద్రా సీవోవో అతుల్ సొనేజా తెలిపారు.

### సామర్థ్యాల వెలికితీతకు అవకాశం..

చిన్న పట్టణాల్లోని ప్రతిభావంతుల సామర్థ్యాలను వెలికి తీసేందుకు డిజిటల్ ఇన్‌ఫ్రా, విశ్వసించతగిన ఇంటర్నెట్ కనెక్టివిటీ, కొత్త నైపుణ్యాల్లో శిక్షణా కార్యక్రమాలు అవసరమని జ్ఞానిడాట్‌ఏఐ సీఈవో గణేష్ గోపాలన్ చెప్పారు. సైబర్ సెక్యూరిటీ వ్యవస్థలను పటిష్టం చేయడం, పరిశ్రమలో భాగస్వామ్యాలను పెంపొందించడం మొదలైనవి చిన్న పట్టణాల్లోని ప్రొఫెషనల్స్ అంతర్జాతీయంగా పోటీపడేందుకు ఉపయోగపడగలవని వివరించారు.




## ఈ వారం 2 ఐపీవోలు.. 10 లిస్టింగ్‌లు

ఈ వారం రెండు కొత్త ఐపీవోలు ప్రారంభం కానుండగా, మెయిన్‌బోర్డ్, ఎస్ఎంఈ విభాగంలో కలిపి 10 కంపెనీలు స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల్లో లిస్ట్ కానున్నాయి. మెయిన్ బోర్డ్‌లో 17న అజాక్స్ ఇంజనీరింగ్, 19న హెక్సావేర్ టెక్నాలజీస్, 21న క్వాలిటీ పవర్ లిస్ట్ కానున్నాయి. ఎస్ఎంఈ కంపెనీ హెచ్‌పీ టెలికామ్ ఐపీవో 20న ప్రారంభం కానుంది. ఒక్కో షేరు ధర రూ.108. ప్రమోటర్లే 34.28 కోట్ల షేర్లను ఆఫర్ చేస్తున్నారు. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, యూపీ, గుజరాత్ తదితర రాష్ట్రాల్లో యాపిల్ ఉత్పత్తులను ఈ సంస్థ పంపిణీ చేస్తుంటుంది. సివిల్ కన్‌స్ట్రక్షన్ కార్యకలాపాల్లోని బీజాసాన్ ఎక్స్‌ప్లోటెక్ అనే మరో ఎస్ఎంఈ ఐపీవో 21న మొదలు కానుంది. 34.24 లక్షల తాజా ఈక్విటీ షేర్ల జారీ రూపంలో కంపెనీ రూ.60 కోట్లు సమీకరించాలనుకుంటోంది.

# విదేశీ అంశాలు, ఎఫ్‌పీఐల చేతుల్లోనే..

## డాలర్-రూపాయి మారకం, చమురు ధరలు సైతం

## ఈ వారం మార్కెట్ తీరుపై విశ్లేషకుల అంచనా

## ఎఫ్‌పీఐల అమ్మకాలు.. రూ. లక్ష కోట్లు

న్యూఢిల్లీ: కంపెనీల త్రైమాసిక ఫలితాల సీజన్ (క్యూ3) ముగియడంతో.. అంతర్జాతీయ అంశాలు, విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల (ఎఫ్‌పీఐలు) ట్రేడింగ్ తీరు ఈ వారం మార్కెట్ గమనాన్ని నిర్ణయించనున్నట్టు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. విదేశీ ఇన్వెస్టర్లు నిరంతరాయంగా అమ్మకాలు చేస్తుండడం, క్యూ3లో కంపెనీల ఫలితాలు అంచనాలకు అనుగుణంగా లేకపోవడం గత వారం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీయడం గమనార్హం. దీంతో నిఫ్టీ కీలకమైన 22800 మద్దతు స్థాయికి సమీపానికి మరోసారి వచ్చింది. నిఫ్టీ, సెన్సెక్స్ వరుసగా ఎనిమిదో రోజూ (గత శుక్రవారం) నష్టాల్లో ముగిశాయి. ఇలా చాలా అరుదుగానే చూస్తుంటాం. ఎనిమిది రోజుల్లో కలిపి బీఎస్ఈ సెన్సెక్స్ 2,645 పాయింట్లు కోల్పోగా (3.36 శాతం), ఎన్ఎస్ఈ నిఫ్టీ 810 పాయింట్లు (3.41 శాతం) నష్టపోయింది. “డిసెంబర్ త్రైమాసికం ఫలితాలు ముగిసిపోయాయి. డోనాల్డ్ ట్రంప్ వాణిజ్య విధానాలతో నెలకొన్న అనిశ్చితుల మధ్య చోటుచేసుకునే అంతర్జాతీయ పరిణామాలపైకి ఇన్వెస్టర్ల దృష్టి మళ్లొచ్చు”అని మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ వెల్త్ మేనేజ్‌మెంట్, రీసెర్చ్ హెడ్ సిద్ధార్థ్ ఖేమ్కా తెలిపారు. వీటికి అదనంగా డాలర్‌తో రూపాయి తీరు, బ్రెండ్ క్రూడ్ ధరలు సైతం ప్రభావం చూపించొచ్చని భావిస్తున్నారు. విదేశీ ఇన్వెస్టర్ల పెట్టుబడుల తీరు, కరెన్సీ మారకంపై మార్కెట్ దృష్టి సారించొచ్చని రెలిగేర్ బ్రోకింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అజిత్ మిశ్రా అభిప్రాయపడ్డారు. దేశీయంగా ఎలాంటి ముఖ్యమైన సంకేతాలు లేకపోవడంతో అంతర్జాతీయ పరిణామాలు దేశీయ మార్కెట్ తీరును నిర్ణయించొచ్చని ఏంజెల్ వన్ సీనియర్ అనలిస్ట్ ఓషో కృష్ణన్ పేర్కొన్నారు. “మార్కెట్ పతనానికి ఎన్నో అంశాలు దారిచూపాయి. ముఖ్యంగా డోనాల్డ్ ట్రంప్ ప్రతీకార టారిఫ్‌లపై చేసిన ప్రకటన సెంటిమెంట్‌కు దెబ్బకొట్టింది. దీనికి అదనంగా క్యూ3 కార్పొరేట్ ఫలితాలు, విదేశీ పెట్టుబడుల ప్రవాహం ఇన్వెస్టర్ల విశ్వాసంపై ప్రభావం చూపించింది”అని మాస్టర్ ట్రస్ట్ గ్రూప్ డైరెక్టర్ పునీత్ సింఘానియా తెలిపారు.

### దిగ్గజ కంపెనీల మార్కెట్

విలువ ఆవిరి విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాల ఒత్తిడికి మార్కె ట్ విలువ పరంగా టాప్%-%10లోని ఎనిమిది కంపెనీలు గడిచిన వారంలో రూ.2 లక్షల కోట్లకు పైన విలువను నష్టపోయాయి. అన్నింటిలోకి రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎక్కువ నష్టాన్ని చూసింది. రూ.67,527 కోట్లు తగ్గి రూ.16,46,822 కోట్ల వద్ద స్థిరపడింది. టీసీఎస్ మార్కెట్ విలువ రూ.34,951 కోట్ల మేర తగ్గి రూ.14,22,903 కోట్ల వద్ద ఉంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రూ.28,382 కోట్లను నష్టపోయింది. మార్కెట్ విలువ రూ.12,96,708 కోట్లుగా ఉంది. ఐటీసీ రూ.25,430 కోట్ల నష్టంతో రూ.5,13,670 కోట్ల వద్ద స్థిరపడింది. ఇన్ఫోసిస్ మార్కెట్ విలువ 19,287 కోట్లు తగ్గిపోగా, ఎస్‌బీఐ రూ.13,431 కోట్లు, హిందుస్థాన్ యూనిలీవర్ రూ.10,714 కోట్లు, బజాజ్ ఫైనాన్స్ రూ.4,230 కోట్లు చొప్పున మార్కెట్ విలు వను కోల్పోయా యి. ఎయిర్‌టెల్ మార్కె ట్ విలువ రూ.22,426 కోట్లు పెరగడంతో రూ.9,78, 631 కోట్లకు చేరింది. అలాగే, ఐ సీఐసీఐ బ్యాంక్ విలువ సైతం రూ.1,182 కోట్ల మేర లాభపడి రూ.8,88,815 కోట్లుగా ఉంది.

### ఎఫ్‌పీఐల అమ్మకాలు రూ.21,272 కోట్లు

ఫిబ్రవరి మొదటి రెండు వారాల్లోనూ ఎఫ్‌పీఐలు పెద్ద మొత్తంలో విక్రయాలు చేపట్టారు.




నికరంగా రూ.21,272 కోట్లను ఈక్విటీల నుంచి ఉపసంహరించుకున్నారు. జనవరిలోనూ వీరు రూ.78,027 కోట్ల మేర అమ్మకాలు చేపట్టడం గమనార్హం. దీంతో ఈ ఏడాది ఇప్పటి వరకు వీరు భారత ఈక్విటీల నుంచి రూ.99,299 కోట్లను వెనక్కి తీసుకెళ్లిపోయారు. డెట్ విభాగంలో ఈ నెల మొదటి రెండు వారాల్లో నికరంగా రూ.1,296 కోట్లు ఇన్వెస్ట్ చేశారు. డాలర్ ఇండెక్స్ తగ్గుముఖం పట్టినప్పుడు ఎఫ్‌పీఐలు తిరిగి పెట్టుబడులతో రావొచ్చని జియోజిత్ ఫైనాన్షియల్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజిస్ట్ వీకే విజయ్‌కుమార్ తెలిపారు. “స్టీల్, అల్యూమినియంపై ట్రంప్ టారిఫ్‌లు ప్రకటించడం, ప్రతీకార సుంకాల ప్రణాళికలతో మార్కెట్లో ఆందోళనలు చెలరేగాయి. దీంతో భారతసహా వర్ధమాన మార్కెట్లలో తమ పెట్టుబడులను ఎఫ్‌పీఐలు సమీక్షిస్తున్నాయి”అని మార్నింగ్ స్టార్ ఇన్వెస్ట్‌మెంట్ అసోసియేట్ డైరెక్టర్ హిమాన్షు శ్రీవాస్తవ వివరించారు.

